DD9 వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, అక్టోబర్ 16, 2025



## జర మా గోస ఆలకించండి

- ఆర్థిక మంత్రి ఇలాకాలో కార్మికుల 'ఆకలి పోరాటం'"
- 34 రోజులుగా ఆందోళన
- 72 గంటల 'మహా ధర్నా' విజయవంతం
- "పాత జీతాలు ఇవ్వకుంటే ప్రజాప్రతినిధులను ఊర్లోకి రానివ్వం"
- సీఐటీయూ హెచ్చరిక!

7 లో

## ప్రజాస్వామ్య పద్ధతిలో డిసిసి ఎన్నికలు జరగనున్నాయి

- ఎ.ఐ.సి.సి పరిశీలకుడు డా. జయ కుమార్
- రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్ పునరుజ్జీవనం: ఎమ్మెల్యే విజయరమణ రావు



4 లో



### ఎంతైనా దోచుకోండి..

# మావాటా మాకియ్యండి..

### బినామి కాంట్రాక్టర్లకు టిఎస్ఎండిసి భరోసా

- డిప్యూటేషన్ పై వచ్చి డబ్బులు దండుకునే పనిలో
- అదనపు బకెట్లకు అడ్డు చెప్పం..
- దొంగ వేబిల్స్ దోపిడీని పట్టించుకోం..
- మీడియాలో వచ్చిన భయపడకండి..
- మేమేం పట్టించుకోములే
- ఖజానాకు కన్నమేస్తూ కాసులు మింగుతున్న అధికారులు..
- ఇసుక పాపాల వెనక పిఓ..
- ఇసుక దారి దోపిడీ వెనక టీఎస్ఎండిసి అవినీతి ముఠా..
- ప్రతి రీచ్ నుండి రోజువారీ వాటాలంట..

దోపిడీ రాజ్యానికి కేరాఫ్ అడ్రస్ గా మారిపోయింది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఈ జిల్లాలో ఇసుక మాఫియా ఒక సమాంతరమైన పాలన నడిపేస్తుంది. మాఫియా కనుసన్నలోనే జిల్లా యంత్రాంగం పని చేస్తుందా..? అన్నట్లుగానే ఇక్కడ పరిస్థితులు నెలకొన్నాయి భద్రాద్రి జిల్లాలో ఇసుక మాఫియా ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగిపోతుంది. ఇక్కడ జరుగుతున్న ఇసుక అక్రమాలను పరిశీలిస్తే బినామీల వ్యవహారాలు అనేకం వెలుగులోకి వస్తాయి అడ్డగోలుగా సాగుతున్న ఇసుక అక్రమాలు చూస్తే జిల్లా లో పాలనాపరమైన వైఫల్యం ప్రస్ఫుటమవుతుంది. జిల్లా స్థాయికి చెందిన ముఖ్యమైన అధికారులు సైతం ఇసుక మాఫియా పట్ల సానుకూల దృక్పథంతోనే వ్యవహరిస్తూ పోతుండడంతో అక్రమార్కులు పెట్రేగిపోతున్నారు . నిబంధనలతో పని లేకుండానే ఇసుక తవ్వకాలు తరలింపు యదేచ్ఛగా సాగిపోతున్న అడిగేవాడే లేకుండా పోయాడు. టిఎస్ఎండిసి లోని ఓ అవినీతి ముఠా ఇసుక బినామీలకు తొత్తులుగా మారడంతో ఇక్కడ ఇసుక అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది.

- డిడి 9 వార్త, భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో

2 లో



## చర్ల చరిత్రలో తొలిసారిగా !

- పిహెచ్ సిలో తొలి సిజేరియన్ ఆపరేషన్
- ప్రైవేట్ హాస్పిటల్స్ కు దీటుగా ప్రభుత్వ వైద్యం
- డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్ రవికుమార్ సారథ్యంలో
- సిజేరియన్ చేసిన డాక్టర్ శ్రావణి
- సక్సెస్ అయిన ఆపరేషన్
- అభినందించిన ఎంఎల్ఏ, కలెక్టర్ ఉన్నతాధికారులు
- సోషల్ మీడియా వేదికగా శ్రావణికి ప్రశంసల వేదుక
- అభినందనల వెల్లువ



7 లో



## ఏజెన్సీ ప్రజలకు పోలీస్ శాఖ అండగా ఉంటుంది

- అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్
- పోలీస్ శాఖ సహకారంతో ఎర్రంపాడు 250 కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ
- "ప్రజలతో ప్రజలకోసం – మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో పోలీసుల మమకారం"

4 లో

## క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ పెంచాలి

- నేరాల నియంత్రణకు సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలి
- పోలీస్ పనితీరు పైనే శాఖ ప్రతిష్ఠ ఆధారపడి ఉంటుంది
- అంబర్ కిషోర్ ఝా హెచ్చరిక

3 లో





## ఎంతైనా దోచుకోండి..

# మావాటా మాకియ్యండి..

### బినామి కాంట్రాక్టర్లకు టిఎస్ఎండిసి భరోసా

**డి డి 9 వార్త భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో :**

ఎంతైనా దోచుకోండి... మా వాటా మాత్రం మాకిచ్చేయండి... అంటూ టిఎస్ఎండిసి లోని అవినీతి ముఠా నాయకుడి బరితెగింపు ఇసుక అక్రమార్కులకు వరంలా మారింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఇసుక దోపిడీ వెనక టి ఎస్ ఎం డి కి చెందిన ముఖ్యమైన అధికారి చేదోడు వాదోడుగా ఉండడంతో ఇక్కడ బినామీ దందా రాజ్యమేలుతోంది. డిప్యూటేషన్ పై పనిచేస్తున్న ఆ అధికారి ఆ పోస్టుని వదిలే పరిస్థితుల్లో లేరు. ఇసుక అక్రమాలను తనకు అనుకూలంగా మార్చుకుంటున్న ఆయన లక్షల్లో గడిస్తూ కోట్లల్లో పడగలెత్తుతున్నాడనే ప్రచారం జరుగుతోంది. నకిలీ వేబిల్స్ ద్వారా తరలి వెళ్లే లారీల వెనక టి ఎస్ ఎం డి సి లోని అవినీతి ముఠా సహకారం ఉందనే విమర్శలు ఉన్నాయి. డిప్యూటేషన్ పై వచ్చి డబ్బులు దండుకునే పనిలో ఉన్న అధికారి ఇసుక అక్రమాలను చూసి చూడనట్టుగా ఉంటూ మాఫియాకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారట. దొంగ రహదారి పత్ర ద్వారా జరుగుతున్న దోపిడీకి పరోక్షంగా సహకరిస్తున్న ఈ అధికారులు అదనపు బకెట్లు సీరియల్ పేరుతో సాగుతున్న వసూళ్ల వ్యవహారంలోనూ వాటాలు గుంజుతున్నట్లుగా ఆరోపణలు ఉన్నాయి. మీరు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు మీడియాలో వచ్చిన పట్టించుకోకండి.. మేమేమీ స్పందించం అంటూ ఇసుక దోపిడీకి గ్రీన్ సిగ్నల్ ఇస్తూ తమ వాటాలను తాము గుంజుకుంటున్నారు. దీంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇసుక మాఫియా ఆడుతున్న ఆటలు అడ్డు అదుపు లేకుండా పోతున్నాయి ప్రశ్నించే వారిని పైసలతో సరిచేయడం వారి అవినీతి నిలదీస్తే దౌర్జన్యాలకు పాల్పడటం వంటి వంటి చర్యలకు శ్రీకారం చుడుతున్నారు.

కోట్లు విలువచేసే సహజ సంపదను అడ్డగోలుగా దోచుకుంటా ఉంటే రక్షించాల్సిన అధికారులే అవినీతికి పాల్పడుతూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అపవాదులు మూటగట్టుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇసుక కొరత కొట్టొచ్చినట్టుగా కనిపిస్తోంది. దీంతో మణుగూరు లోని కమలాపురం, రాయిగూడెం, కోడి ముత్తయ్య గుంపు ఇసుక రాంపుల్లో పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతుందని తెలుస్తోంది. ఆ గ్రామ ప్రజలు ఇక లారీల వలన అనేక ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోని అధికారులు ఇసుక దందాల్లో మాత్రం పాలుపంచుకుంటూ పట్టించుకోవడం లేదని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎవరైనా అడ్డుపడితే పోలీస్ స్టేషన్ లో పెట్టి కొట్టిస్తామని కాంట్రాక్టర్లు బెదిరిస్తున్నట్లు సమాచారం.

- డిప్యూటేషన్ పై వచ్చి డబ్బులు దండుకునే పనిలో
- అదనపు బకెట్లకు అడ్డు చెప్పం..
- దొంగ వేబిల్స్ దోపిడీని పట్టించుకోం..
- మీడియాలో వచ్చిన భయపడకండి..
- మేమేం పట్టించుకోములే
- ఖజానాకు కన్నమేస్తూ కాసులు మింగుతున్న అధికారులు..
- ఇసుక పాపాల వెనక పిఓ..
- ఇసుక దారి దోపిడీ వెనక టీఎస్ఎండిసి అవినీతి ముఠా..
- ప్రతి రీచ్ నుండి రోజువారీ వాటాలంట..

## ఇసుక దందాలో రోజువారీ వాటాలు..!

ఇసుక ప్రాజెక్ట్ పేరుతో నడుస్తున్న ర్యాంపుల వద్ద ప్రతి లారీ నుంచి రోజువారీ వసూళ్లు జరుగుతున్నాయన్న సమాచారం బయటకు వస్తోంది. లారీ యజమానుల నుండి వసూలైన డబ్బులు పై స్థాయి అధికారులకు రోజువారి వాటాలు అందజేస్తున్నారని టీజీ ఎండిసి సిబ్బంది కొందరు చర్చించుకుంటున్నారు. ఈ వ్యవహారంలో టి ఎస్ ఎం డి సి పీఓ పాత్ర స్పష్టంగా ఉందని పలువురు రాజకీయ నేతలు స్థానికులు వాదిస్తున్నారు. ఏకంగా నకిలీ వేబిల్స్ తో ఇసుక ర్యాంపుల్లోకి వస్తున్న లారీలను సరిగ్గా చెక్ చేయకుండా ఎందుకు వదిలేస్తున్నారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వేబిల్స్ ను పరిశీలించి లారీని లోడ్ చేసే అధికారులు క్యూఆర్ కోడ్ ను ఎందుకు స్కాన్ చేయడం లేదు, అధికారి సంతకాన్ని ఎందుకు పరిశీలించడం లేదో వారి పట్ల ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారో తెలియాల్సి ఉంది.

## నకిలీ వేబిల్స్ లారీల పంచాయతీ ఏమైంది..?

ఇటీవల పట్టుబడిన నకిలీ వేబిల్ ఇసుక లారీ స్థానికంగా చర్చనీయాంశమైంది. అయితే ఈ వాహనాలు మొత్తం నాలుగు వచ్చాయని అందులో మూడు లారీలు తప్పించుకొని హైదరాబాద్ ఆటోనగర్ ఏరియాలో ఇసుకను డంప్ చేశాయి. దొరికిన లారీ వారం కావస్తున్నప్పటికీ ఆ లారీ యజమాని ఇంతవరకు వచ్చి స్టేషన్ లో కలవకపోవడం పట్ల ఆంతర్యం ఏమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నకిలీ పత్రాలను హైదరాబాద్ కేంద్రంగా ఒక్కో దానికి 5వేలు చొప్పున ఇచ్చి తయారు చేస్తున్నారనేది విశ్వసనీయ సమాచారం. లారీ యజమాని గనుక చిక్కితే నకిలీ వెబిల్స్ గుట్టు రట్టవుతుంది. జరుగుతే అధికారులు, రాజకీయ నాయకులు బయటపడే అవకాశం ఉంది.

## లంచాలు లేకుండా ఫైలు కదల్లేని కార్యాలయం..!

టీజీఎండీసీ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారిందని మారిందని కాంట్రాక్టర్లు చెబుతున్నారు. ఫైలు ముందుకు కదలాలంటే లంచం తప్పదని ఉద్యోగులు సూటిగా చెబుతున్నారంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. లక్షల రూపాయలు సమర్పిస్తే గాని ఫైల్ కాదంటూ చెప్పుకొస్తున్నారు. అదే విధంగా గతంలో ఒకసారి సెటిల్ చేసేవారిని ప్రస్తుతం రోజు వారు వాటాలు ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. ఇదంతా చూస్తుంటే ఆ కార్యాలయం అవినీతికి అడ్డగా మారిందని తేటతెల్లమవుతుంది. లక్షల్లో జీతాలు తీసుకుంటున్న అధికారులు ప్రమాణ స్వీకారం లో చెప్పిన మాటలను విస్మరిస్తూ లంచాలకు అలవాటు పడటం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జరుగుతున్న ఉన్నత స్థాయి అధికారులు మౌనం వహించడం పట్ల వారి విశ్వసనీయను అనుమానించిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఏది ఏమైనాప్పటికీ ఇసుక దందా వెనుక పెద్ద ఎత్తున అవినీతి జరుగుతుందని తెలుస్తోంది.

## కలెక్టర్ స్పందించాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇసుక మాఫియా బరితెగింపు వ్యవహారాలపై జిల్లా కలెక్టర్ స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది జిల్లాలో ఇసుక మాఫియా సమాంతరపాలన చేస్తుందని వస్తున్న ఆరోపణ నేపథ్యంలో కలెక్టర్ ఇసుక అక్రమాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది ముఖ్యంగా దొంగ వే బిల్స్ ద్వారా తరలిపోతున్న లారీల లారీల పై చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి టీఎస్ఎండిసి లో సాగుతున్న అనైతిక తంతును నియంత్రించేదిశగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.








# క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ పెంచాలి

- నేరాల నియంత్రణకు సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలి
- పోలీస్ పనితీరుపైనే శాఖ ప్రతిష్ట ఆధారపడి ఉంటుంది
- అంబర్ కిషోర్ ఝూ హెచ్చరిక

**డిడి 9 వార్త, పెద్దపల్లి జిల్లా బ్యూరో :**





రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణకు సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ, ఐపీఎస్., అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ నెల నేర సమీక్షా సమావేశం బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో జరిగింది. పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల పోలీస్ అధికారులు, డీసీపీలు, ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్నారు. కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ గారు పోలీస్ స్టేషన్ వారీగా పెండింగ్ కేసులు, నేరస్థుల అరెస్టులు, దర్యాప్తు పురోగతి, చార్జ్‌షీట్ల స్థితిగతులపై సమీక్ష జరిపారు. ముఖ్యంగా మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో, మిస్సింగ్, గంజాయి, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల కేసులపై వివరంగా సమీక్షించారు.

**దర్యాప్తు నాణ్యత పెంపు – వేగవంతమైన పరిష్కారం పట్ల దృష్టి**

కేసుల దర్యాప్తు నాణ్యతను పెంచి, పరిష్కార శాతాన్ని మెరుగుపరచాలని కమిషనర్ సూచించారు. పాత, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న (యుఐ మరియు పిటి) కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, టెక్నాలజీతో పాటు శాస్త్రీయ పద్ధతులను వినియోగించాలని ఆదేశించారు. ముఖ్యంగా మహిళలపై జరిగిన నేరాల్లో పారదర్శకంగా, వేగంగా దర్యాప్తు జరిపి, నిందితులకు కోర్టులో శిక్షలు పడేలా పకడ్బందీగా సాక్ష్యాధారాలు సమర్పించాలని సూచించారు. మహిళలు, బాలికలు, మైనర్ బాలుర మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగంగా స్పందించాలని కమిషనర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, పోక్సో కేసుల బాధితులకు తక్షణ పరిహారం అందేలా చూడాలని, కన్విక్షన్ శాతం పెంపునకు కృషి చేయాలని సూచించారు.

**ప్రాపర్టీ నేరాలు, సైబర్ క్రైమ్స్‌పై ప్రత్యేక దృష్టి**

ప్రాపర్టీ నేరాల నియంత్రణకు ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసి నిందితులను పట్టుకోవాలని, వ్యూహాత్మక చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు.

**రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు**

రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ విభాగంతో కలిసి పనిచేయాలని కమిషనర్ తెలిపారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి, గ్రామ స్థాయిలో రోడ్డు సేఫ్టీ కమిటీలు, వాలంటీర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై కఠిన హెచ్చరిక**

గంజాయి, డ్రగ్స్ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కమిషనర్ ఆదేశించారు. చట్ట విరుద్ధంగా వ్యవహరించే వారిని ఎవరినీ ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి రోజు అర్ధగంట సమయం పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్లపై విజిబుల్‌గా ఉండాలని కమిషనర్ ఆదేశించారు. ఇలా చేస్తే ప్రజల్లో పోలీస్‌పై నమ్మకం, భరోసా పెరుగుతుందని, శాఖ ప్రతిష్ట మెరుగవుతుందని తెలిపారు.

**అలసత్వంపై కఠిన హెచ్చరిక**

విధుల్లో అలసత్వం ప్రదర్శించే అధికారులపై శాఖా చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. పోలీస్ అధికారుల పనితీరుపైనే రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రతిష్ట ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ ఐపీఎస్., పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీసీ పీఎస్ ఏసీపీ రంగా రెడ్డి, సిసియస్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, వివిధ ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

# ఎన్‌టీపీసీ అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష

- ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్
- రోడ్లు, డ్రైన్లు, వీధి లైట్లు సహా మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలంటూ ఆదేశాలు

**డీడీ9వార్త గోదావరిఖని/పెద్దపల్లి, అక్టోబర్ 15 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):**



రామగుండం నియోజకవర్గ శాసన సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఈరోజు ఎన్టీపీసీ జ్యోతి భవన్‌లో ఎన్టీపీసీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం నియోజకవర్గ పరిధిలోని ఎన్టీపీసీ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న రోడ్లు, డ్రైన్లు, వీధి లైట్లు మరియు ఇతర అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష చేపట్టారు.ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అధికారులు చేపట్టిన పనుల వివరాలు సవివరంగా తెలుసుకుని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, అన్ని మౌలిక వసతులు సమర్థవంతంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీపడరాదని, ప్రతి శాఖ పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎన్టీపీసీ సీనియర్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సమ్మక్క - సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్న సింగర్ మధు ప్రియ



**తాడ్వాయి ( అక్టోబర్ 15డీడీ9 ) వార్త :-**

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన తాడ్వాయి మండలం , మేడారంలో సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్న సింగర్ మధు ప్రియ . అమ్మవార్లకు ఇష్టమైన కుంకుమ , పసుపు బంగారం బెల్లం , కొబ్బరికాయలు సమర్పించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక



కాటారం అక్టోబర్ 15( డిడి 9 వార్త) ఈనెల 14న వరంగల్ సిటీ గ్రౌండ్ లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో అండర్ 17విభాగంలో మహాదేవపూర్ బాలుర పాఠశాల విద్యార్థి జీడి కైలాష్ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, అనిల్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయుడు సిరంగి రమేష్ లు తెలియజేసారు.ఈ నెల 16 నుండీ 18 వరకు సంగారెడ్డి జిల్లా పఠాన్చెరువు పట్టణంలోని మైత్రీ స్టేడియంలో నిర్వహించే రాష్ట్రస్థాయి టోర్నమెంట్ లో పాల్గొననున్నాడని వారు తెలియచేశారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన జీడీ కైలాష్ ను ఉపాధ్యాయులు రాజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, రాజయ్య, దేవేందర్ రెడ్డి, లచ్చయ్య, అనిల్,సమ్మయ్య,అనిత,షాజహా, కవిత, కిరణ్ కుమార్, కోటేశ్వర్లు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు అభినందించారు

# ఏజెన్సీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది



- **అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్ పోలీస్ శాఖ సహకారంతో ఎర్రంపాడు 250 కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ "ప్రజలతో ప్రజలకోసం – మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో పోలీసుల మమకారం"**

**చర్ల అక్టోబర్ 15 డిడి9 వార్త**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్ గారు హామీ ఇచ్చారు. ఇందులో భాగంగానే, బుధవారం నాడు ఆయన భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ గారితో కలిసి చర్ల మండలంలోని ఛత్తీస్గఢ్ రాష్ట్ర సరిహద్దు గ్రామమైన ఎర్రంపాడును సందర్శించారు. మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతమైన ఈ గ్రామంలోని సుమారు 250 కుటుంబాలను వారు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ 141 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ వివేక్ రంజన్, చర్ల సీఐ రాజు వర్మ మరియు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న ఈ గ్రామ ప్రజలకు నెస్లే కంపెనీ సహకారంతో నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ నరేందర్ గారు మాట్లాడుతూ... జిల్లా ఎస్పీ గారి సారథ్యంలో ఏజెన్సీ ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం, రవాణా వంటి కనీస సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తోందని తెలిపారు. ఇప్పటికే ఏజెన్సీ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని వివరించారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షాల అనంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డెంగీ, మలేరియా వంటి విషజ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. అభివృద్ధి నిరోధకులైన నిషేధిత మావోయిస్టులకు ఎవ్వరూ ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా సహకరించవద్దని ఆయన కోరారు. మావోయిస్టులకు సహకరించేవారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మారుమూల ఏజెన్సీ ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించడానికి ముందుకు వచ్చిన నెస్లే కంపెనీ వారికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




# సింగరేణిలో కారుణ్య నియమకాలు ఎత్తివేసే కుట్రలో భాగమా కార్పొరేట్ మెడికల్ బోర్డు నిలిపివేత?!!

- **టీబీజీకేస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ఆగ్రహం**

**డీడీ9వార్త గోదావరిఖని/పెద్దపల్లి, అక్టోబర్ 15 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):**



సింగరేణి కార్మికుల డిపెండెంట్ నియామకాలను (కారుణ్య నియమకాలు) ఎత్తివేయాలనే కుట్రలో భాగంగానే కార్పొరేట్ మెడికల్ బోర్డు నిర్వహణ నిలిపివేశారని తెలంగాణ బొగ్గు గని కర్మిక సంఘం (టీబీజీకేస్) అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ఆరోపించారు. కేసీఆర్ హయాంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన కారుణ్య నియామకాల ద్వారా దాదాపు 19 వేల మంది డిపెండెంట్ లకు ఉద్యోగాలు లభించాయని ఆయన గుర్తుచేశారు. అయితే గతంలో నారా చంద్రబాబు నాయుడు పాలనలో ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ వంటి జాతీయ సంఘాలు డిపెండెంట్ నియామకాలను అడ్డుకున్నాయని, పూర్తిస్థాయిలో మెడికల్ బోర్డు సమావేశాలను నిలిపివేయడం కూడా ఈ కుట్రలో భాగమేనని రాజిరెడ్డి గారు విమర్శించారు. ఇప్పటికే ఇంటర్వ్యూలు, మెడికల్ పూర్తయిన సుమారు 400 మంది డిపెండెంట్ లకు వీటీసీలు (విజిట్ టికెట్లు) ఇవ్వడం జరుగట్లేదని ఆయన తెలిపారు. మెడికల్ అన్‌ఫిట్ అయిన కార్మికుల పిల్లల పేర్లు తొలగించి, ఇంటర్వ్యూలు నిర్వహించకపోవడం తీవ్ర అన్యాయం అని ఆయన అభిప్రాయపడ్డారు. మెడికల్ బోర్డు సమావేశాలను ప్రతినెలా నిర్వహించాలని, మెడికల్ అన్‌ఫిట్ అయి ఉద్యోగాల కోసం వేచి ఉన్న డిపెండెంట్ లకు ఒకేసారి ఆఫీస్ ఆర్డర్లు ఇవ్వాలని, విజిలెన్స్ పేరుతో ఆగిపోయిన కేసులను తక్షణమే పరిష్కరించాలని మిర్యాల రాజిరెడ్డి డిమాండ్ చేసారు. లేదంటే కార్మిక సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# ప్రజాస్వామ్య పద్ధతిలో డిసిసి ఎన్నికలు జరగనున్నాయి



- **ఎ.ఐ.సి.సి పరిశీలకుడు డా. జయ కుమార్**
- **రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్ పునరుజ్జీవనం: ఎమ్మెల్యే విజయరమణ రావు**

**డీడీ9వార్త పెద్దపల్లి, అక్టోబర్ 15 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):**

పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో జరగనున్నాయని ఎ.ఐ.సి.సి పరిశీలకుడు, తమిళనాడు మాజీ ఎంపీ డా. జయ కుమార్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.కే. గార్డెన్స్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు. సమావేశానికి ముందు పెద్దపల్లి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఎ.ఐ.సి.సి పరిశీలకుడిని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా డా. జయ కుమార్ మాట్లాడుతూ, ఏఐసీసీ నిర్ణయం ప్రజాస్వామ్య స్ఫూర్తికి అనుగుణమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను కిందిస్థాయిలో వివరించాలని ఆయన సూచించారు. పెద్దపల్లి, రామగుండం, మంథని, ధర్మపురి నియోజకవర్గాల్లో అభిప్రాయ సేకరణ చేపడుతున్నామని తెలిపారు. డిసిసి అధ్యక్షుడి ఎంపిక కోసం దరఖాస్తులు ఈ నెల 22వ తేదీ వరకు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిందని తెలిపారు. ఈ బిల్లుపై కేంద్రం ఇంకా నిర్ణయం తీసుకోకపోవడం సరైనదికాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ డిసిసి ఎన్నికలు పారదర్శకంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగుతాయని తెలిపారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో దేశ వ్యాప్తంగా పార్టీకి నూతన ఉత్సాహం వచ్చిందని, గ్రామీణ స్థాయిలో కాంగ్రెస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ నేషనల్ కోఆర్డినేటర్ కేతూరి వెంకటేష్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ రాజేష్, టీపీసీసీ ప్రోటోకాల్ సెక్రటరీ బసిత్, పార్టీ నేతలు కాశీపాక రాజేష్, దాన్నాయక దామోదర్ రావు, ఆరే సంతోష్, మార్కెట్ చైర్మన్లు, మండల, బ్లాక్, పట్టణ అధ్యక్షులు, యువ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాళేశ్వరం ఆలయ హుండీ లెక్కింపు

- **రూ 3.16 లక్షల ఆదాయం**
- **నాలుగు నెలల 12 రోజుల ఆదాయం**



**కాటారం అక్టోబర్ 15(డి డి 9 వార్త)**

భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయం హుండీ లను లెక్కించగా 31,64,858 లక్షల ఆదాయం వచ్చినట్టు కార్యనిర్వహణాధికారి మహేష్ తెలిపారు. ఆలయం ఆవరణం లో ఉదయం నుండి హుండీ లెక్కుపు జరుగగా 31,64,858 వచ్చాయని వచ్చిన ఆదాయం 4 నెలల 12 రోజులది అని తెలిపారు. ఈ లెక్కింపుల్లో హుండీల పర్యవేక్షణాధికారి నందనం కవిత, యూనియన్ బ్యాంక్ సిబ్బంది, దేవస్థానం సిబ్బంది, శ్రీ వల్లి సేవ ట్రస్ట్ కరీంనగర్, నరసింహ సేవా సమితి హైదరాబాద్ సభ్యులు పాల్గొన్నారు



గురువారం
16-10-2025
DD9 Vartha
DD9 వార్త
తెలుగు దినపత్రిక


# మాదక ద్రవ్యాల నిర్మూలనకు '''చైతన్యం'''

- ఎస్పీ రోహిత్ రాజు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాదక ద్రవ్య రహిత జిల్లాగా మారుద్దాం: ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

కొత్తగూడెం అక్టోబర్ 15 డిడి 9 వార్త



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పిలుపునిచ్చారు. " సే నో టు డ్రగ్స్... ఎస్ టు లైఫ్'' అనే నినాదంతో, జిల్లాలో మాదక ద్రవ్యాల సమూల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన కోరారు.జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఆధ్వర్యంలో నెల రోజుల పాటు 'చైతన్యం' పేరుతో పలు కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ రోజు (అక్టోబర్ 15) నుండి నవంబర్ 15వ తేదీ వరకు నెల రోజుల పాటు గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మూలన కోసం వివిధ రకాల అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు.

**'చైతన్యం' పోస్టర్లు విడుదల**

ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ 'చైతన్యం' పోస్టర్లను విడుదల చేశారు. మత్తుకు బానిసలుగా మారిన యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, వారిలో చైతన్యం నింపేందుకే ప్రత్యేకంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఆయన అన్నారు.ఈ నెల రోజుల పాటు జిల్లా పోలీసులు చేపట్టే కార్యక్రమాలలో ప్రజలు కూడా భాగస్వాములై తమ వంతు బాధ్యతగా సహకారం అందించాలని ఎస్పీ కోరారు. జిల్లాలోని గంజాయి హాట్‌స్పాట్స్ లో నిత్యం తనిఖీలు చేపట్టడం, మత్తు పదార్థాలను సేవిస్తూ పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం, వాహన తనిఖీలు వంటి కార్యక్రమాలను ఒక ప్రణాళిక ప్రకారం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఎవరైనా నిషేధిత గంజాయిని రవాణా చేస్తున్నట్లు గానీ, విక్రయిస్తున్నట్లు గానీ, సేవిస్తున్నట్లు గానీ సమాచారం తెలిస్తే పోలీసు వారికి వెంటనే సమాచారం అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. చైతన్యం పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో ఇల్లందు డీఎస్పీ చంద్రభాను, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, ఎస్బి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రమాకాంత్, ఎస్ఐలు ప్రవీణ్, రామారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ

- - రూ. 7.60 లక్షల విలువైన బంగారం రికవరీ
- - నిందితుడు అరెస్ట్
- - చెడు వ్యసనాల కోసం దొంగతనాలు: భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ వెల్లడి

చర్ల అక్టోబర్ 15 ( డిడి9 వార్త )





తాళం వేసి ఉన్న ఇంటిలో చోరీకి పాల్పడిన ఒక డిగ్రీ విద్యార్థిని చర్ల పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేసి, దొంగిలించబడిన సుమారు రూ. 7.60 లక్షల విలువైన బంగారు ఆభరణాలను రికవరీ చేశారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ బుధవారం వెల్లడించారు.

**వాహన తనిఖీల్లో పట్టుబడిన నిందితుడు**

పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ నెల మంగళవారం సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో చర్ల పోలీసులు సుబ్బంపేట గ్రామ శివార్లలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నా సమయంలో ఒక వ్యక్తి పోలీసులను చూడగానే పారిపోవడానికి ప్రయత్నించగా, పోలీసులు అతడిని వెంబడించి పట్టుకున్నారు. విచారణలో ఆ వ్యక్తి ముత్యబోయిన ప్రేమ్‌చంద్ అలియాస్ బన్నీ (21)గా గుర్తించారు. వృత్తిరీత్యా వ్యవసాయదారుడైన ప్రేమ్‌చంద్, శివాలయం వీధి, వెంకటాపురం, ములుగు జిల్లా నివాసి. ఇతను ఇంటర్మీడియట్ చర్లలో పూర్తి చేసి, భద్రాచలంలోని మదర్ థెరిసా కాలేజీలో డిగ్రీ చదువుతున్నట్లు తేలింది.

**దొంగతనం వివరాలు**

నిందితుడు ముత్యబోయిన ప్రేమ్‌చంద్ తన స్నేహితుడి గ్రామమైన చర్ల మండలం, గాంధీనగర్ కు వచ్చి మూడు రోజులు వారి ఇంట్లో నివాసం ఉన్న సమయంలో చుట్టుపక్కల తాళం వేసి ఉన్న ఇళ్లను గమనించాడు. అదే గ్రామానికి చెందిన కోడిరెక్కల భాస్కరరావు ఇంటికి తాళం వేసి ఉండడాన్ని గమనించి, ఈ నెల అక్టోబర్ 9 న అర్ధరాత్రి సమయంలో తాళాలు పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి, అక్కడి నుంచి 66.414 గ్రాముల బంగారు ఆభరణాలను, రూ. 80,000/ నగదును దొంగిలించినట్లు ఏఎస్పీ తెలిపారు. బాధితుడు భాస్కరరావు ఫిర్యాదు మేరకు చర్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

**వ్యసనాల కోసం నేరాలు**

నిందితుడిని లోతుగా విచారించగా, మద్యం, ఇతర చెడు అలవాట్లకు బానిసైనట్లు తేలింది. నేరాలు చేయడం ద్వారా త్వరగా డబ్బు సంపాదించవచ్చని భావించి దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నాడు. దొంగిలించిన రూ. 80 వేల నగదును తన అవసరాల నిమిత్తం ఖర్చు చేసుకున్నట్లు అంగీకరించాడు. ఈ రోజు (బుధవారం) చర్ల మండలం, కొయ్యూరులో తన స్నేహితుడిని కలవడానికి వస్తుండగా, పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి నుంచి దొంగిలించిన మొత్తం 66.414 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. రికవరీ చేయబడిన బంగారం విలువ సుమారు రూ. 7,60,000/ ఉంటుందని పోలీసులు తెలిపారు. అనంతరం నిందితుడిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు. ఈ సమావేశంలో చర్ల సీఐ రాజువర్మ, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ మరియు సిబ్బంది పాల్గొన్నారు. కేసును ఛేదించడంలో అద్భుతంగా పనిచేసిన పోలీసు సిబ్బందిని ఏఎస్పీ అభినందించారు.

# రెవెన్యూ శాఖకు జి.పి.ఓ లు కండ్ల లాంటి వారు

- కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి అక్టోబర్ 15 (డి డి 9 వార్త )



రెవెన్యూ శాఖకు జిపిఓలు కండ లాంటి వారిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు బుధవారం ఐడిఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో

నూతనంగా నియమితులైన జి.పి.ఓ లకు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూ భారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై విధుల పట్ల జి.పి.ఓ లకు మార్గదర్శక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ విధులు అత్యంత కీలకమని, చాలా బాధ్యతాయుతమైనటువంటి జి.పి.ఓ లు గ్రామాల్లో ప్రభుత్వానికి కళ్లు, చెవులు లాంటి వారని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండటం వారి ప్రధాన బాధ్యతని తెలిపారు. భూముల సమస్యలు, రైతుల ఇబ్బందులు, ప్రజల అభ్యర్థనలను మొదటగా గుర్తించేది జి.పి.ఓ లేనని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టంను ప్రవేశ పెట్టిందని, ప్రతి జి.పి.ఓ ఈ చట్టంపై పూర్తి అవగాహనతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 54 వేల దరఖాస్తులు వచ్చాయని, వాటి పరిశీలనలో జి.పి.ఓ లు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా పరిష్కరించాలన్నారు. గతంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరైనా అవినీతి లేదా అక్రమాలకు పాల్పడితే, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం మన కర్తవ్యమని గుర్తుంచుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జి.పి.ఓ లు తమ పనిని సేవా దృక్పథంతో, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్వర్తిస్తే, భూ భారతి కార్యక్రమం విజయవంతమవుతుందని కలెక్టర్ రాహుల్ శర్మ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, భూపాలపల్లి తహసిల్దార్ శ్రీనివాసులు, జిపివోలు తదితరులు పాల్గొన్నారు.

# కర్ణవేదన మహోత్సవానికి హాజరైన బీజేపీ నాయకులు

మంగపేట, అక్టోబర్ 15(డిడి9 వార్త )

మంగపేట మండలంలోని బీజేపీ సీనియర్ నాయకుడు పల్నాటి సతీష్ కుమార్తె లాస్య కర్ణవేదన మహోత్సవం బుధవారం ముక్కుడు పోచమ్మ దేవాలయం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్ రావు, మీడియా ఇంచార్జి నవీన్, చీకట్ల యాకస్వామి, దిడ్డి రమేష్, ప్రవీణ్, శ్రీను, సావిత్రి మండల, జిల్లా, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# టీపీటీఎఫ్ జోనల్ కమిటీ ఎన్నిక

**మంగపేట, అక్టోబర్ 15(డిడి9 వార్త)**

తెలంగాణ ప్రోగ్రెసీవ్ టీచర్స్ ఫెడరేషన్ ఏటూరునాగారం జోనల్ కమిటీనీ ఏర్పాటు చేసినట్టు టిఫిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల ఉప్పస్వామి, పల్లె నాగరాజు తెలిపారు. బుధవారం టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు బడుగు రాజు అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిదులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ సంఘం బలోపేతం కోసం జోనల్ కమిటీ కన్వీనర్ గా గుగులోత్ రాందేవ్, కో కన్వీనర్ గా అబ్బోజు రాజేంద్రచారి నీ నీయమించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీటీఎఫ్ అధ్యక్షులు హాట్కార్ సమ్మయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులను పాఠశాల పర్యవేక్షణ అధికారులుగా నీయమించటం చాలా అన్యాయం అన్నారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి భూక్యా సారంగపాణి, ఉపాధ్యాయ దర్శిని సంపాదక సభ్యులు వి. దిలీప్, జిల్లా నాయకులు శ్యామ్ సుందర్, మండల నాయకులు టీ. రామకృష్ణ, సతీష్, జాకీర్ ఆలీ, పాల్గొన్నారు.




# సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి!!





- **సోషల్ మీడియాలో అనవసర లింక్స్ క్లిక్ చేయవద్దు**
- **ఈజీ మనీ ఫేక్ కాల్స్ నమ్మవద్దు**
- **రామగుండం సైబర్ క్రైమ్ ఏఎస్ఐ కృష్ణంరాజు**

**డీడీ9వార్త గోదావరిఖని/పెద్దపల్లి, అక్టోబర్ 15 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవికుమార్):**

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని రామగుండం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ కృష్ణంరాజు అన్నారు. బుధవారం గోదావరిఖని లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... సైబర్ నేరాలు బాగా పెరిగాయని, ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. వాట్సప్‌లో వచ్చే లింకులు ఓపెన్ చేయొద్దని అన్నారు. సైబర్ నేరాల్లో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఏ పోలీస్ అధికారి నేరుగా వాట్సప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని ఎవరైనా కాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్లకు బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారన్నారు. అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణమే 1930లో ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ సిబ్బంది సంతోష్, వెంకటేష్, సతీష్, కళాశాల లెక్చరర్లు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలకై ఖతర్నాక్ స్కెచ్

- **మంత్రముగ్ధుల్ని చేసే విధంగా నరకాసుర వధ**
- **కళ్ళు జిగేలుమనిపించే ఫైర్‌వర్క్స్**
- **స్టెప్పులేసే మ్యూజిక్**
- **గుర్తుండిపోయే కల్చరల్ ప్రోగ్రామ్స్ – పసందైన ఫుడ్ స్టాల్స్**

**డీడీ9వార్త, గోదావరిఖని/పెద్దపల్లి, అక్టోబర్ 15 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవికుమార్):**

దసరా, దీపావళి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సింగరేణి ఆర్జీవన్ అధికారులు ఖతర్నాక్ స్కెచ్ వేశారు. ఈ నెల 19వ తేదీ ఆదివారం సాయంత్రం గోదావరిఖని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఈ ఉత్సవాలను ఎన్టిపిసి, రామగుండం నగర పాలక సంస్థ సౌజన్యంతో నిర్వహిస్తున్నట్లు ఆర్జీవన్ జీఎం లలిత్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ జీఎం లలిత్‌కుమార్ ఉత్సవాలు ప్రజలను మంత్రముగ్ధులను చేసేలా, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా రూపొందిస్తున్నామని తెలిపారు. నరకాసుర వధ, కళ్ళు జిగేలుమనిపించే ఫైర్‌వర్క్స్, ఉత్సాహాన్నిచ్చే మ్యూజిక్ సౌండ్ సిస్టమ్, ప్రజలందరికీ గుర్తుండిపోయేలా కల్చరల్ ప్రోగ్రామ్స్, నాలుకకు పసందైన ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ శివా రెడ్డి, కమెడియన్ అలీ, గాయని మాధురి, జబర్దస్త్ టీమ్, ప్రత్యేక డాన్సర్స్ ప్రదర్శనలు ఈ వేడుకలకు విశేష ఆకర్షణగా నిలుస్తాయని తెలిపారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబాలు, పట్టణ ప్రజలు అందరూ ఉత్సవాలలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనవిజయం చేయాలని జీఎం కోరారు. ఈ సమావేశంలో ఎస్ఓటూ జీఎం, పర్సనల్ అధికారులు రవీందర్‌రెడ్డి, హనుమంతరావు, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# PDSU ఖమ్మం జిల్లా మహాసభను విజయవంతం చేయండి

**ఖమ్మం,అక్టోబర్ 15,(డిడి9 వార్త):**

పీడీఎస్యు ఖమ్మం జిల్లా మహాసభను విజయవంతం చెయ్యాలని రాష్ట్ర నాయకుడు జె. గణేష్ బుధవారం పిలుపునిచ్చారు

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) ఖమ్మం జిల్లా మహాసభ అక్టోబర్ 23న జిల్లా కేంద్రంలో జరగనుంది. ఈ సందర్భంగా బుధవారం ఖమ్మం కేంద్రంలోని పలు విద్యాసంస్థల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ రాష్ట్ర నాయకుడు జె. గణేష్ మాట్లాడుతూ "విద్యార్థి ఉద్యమాల్లో త్యాగాల చరిత్ర కలిగిన విప్లవ విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యూ. శాస్త్రీయ విద్యా సాధన లక్ష్యంగా, సమ సమాజ స్థాపనే ధ్యేయంగా 50 వసంతాలను పూర్తి చేసుకుంది. విద్యారంగంలో కనీస వసతుల ఏర్పాటుకై, సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలను కొనసాగిస్తూ, విద్యా వ్యాపారీకరణ, కాషాయకరణలను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది," అని పేర్కొన్నారు. అలాగే ఆయన మాట్లాడుతూ "ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పి.డి.ఎస్.యూ కీలక పాత్ర పోషించింది. తెలంగాణ ఏర్పడిన తరువాత కూడా విద్యార్థి సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తోంది. అక్టోబర్ 23న జరిగే ఖమ్మం జిల్లా మహాసభలో విద్యార్థులు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని కోరుతున్నాము," అని గణేష్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్, రాజేష్, గోపీచంద్, నవ్య, సుస్మిత, విజయ్ పాల్గొన్నారు.






# పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

**భూపాలపల్లి అక్టోబర్ 15( డిడి 9 వార్త )**

జిల్లాలోని కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధి అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు పేకాట స్థావరంపై మెరుపు దాడి నిర్వహించారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు టాస్కోర్స్ సిఐ రమేష్ ఆధ్వర్యంలోని పోలీసుల బృందం దాడులు జరపగా, ఈ దాడిలో 10 మందిని అరెస్ట్ చేసి, 50,500 నగదు, 10 మొబైల్ ఫోన్లు, 52 ప్లేయింగ్ కార్డులు, ఒక ద్విచక్ర వాహనం ఒక షిఫ్ట్ డిజైర్ కారు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చట్టపరమైన చర్యల కోసం నిందితులను, స్వాధీనం చేసుకున్న వస్తువులను కొయ్యూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని. పేకాట, బెట్టింగ్ వంటి కార్యకలాపాల వలన అనేక కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా దెబ్బతింటున్నాయని, ముఖ్యంగా యువత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆశతో చెడు మార్గాలను ఎంచుకోవడం ఆందోళనకరం అన్నారు. ప్రజలు ఇలాంటి సమాచారాన్ని పోలీసులకు అందించి సహకరించాలని ఆయన కోరారు.

# జర మా గోస ఆలకించండి

- ఆర్థిక మంత్రి ఇలాకాలో కార్మికుల
- '"ఆకలి పోరాటం"'
- 34 రోజులుగా ఆందోళన
- 72 గంటల 'మహా ధర్నా' విజయవంతం
- "పాత జీతాలు ఇవ్వకుంటే ప్రజాప్రతినిధులను ఊర్లోకి రానివ్వం"
- సీఐటీయూ హెచ్చరిక!

**భద్రాచలం, అక్టోబర్ 15 (డిడి9 వార్త):**

తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఇలాకాలోనే గిరిజన కార్మికుల ఆకలి పోరాటం 34 రోజులుగా ఉధృతంగా కొనసాగుతున్న గిరిజన కార్మికుల ఆకలి కేకలు వినిపించడం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం "దొంగ జీవోలు" తెచ్చి తమ పాత జీతాలను సైతం తగ్గించి వేయడాన్ని నిరసిస్తూ, ఆశ్రమ హాస్టళ్ల డైలీ వెజ్ కార్మికులు చేస్తున్న ఈ నిరసన, ఇప్పుడు తీవ్రమైన ఉద్యమ రూపాన్ని సంతరించుకుంది.

**గిరిజన కార్మికుల గోస పట్టించుకోని మంత్రులు, గిరిజన ఎమ్మెల్యేలు!**

ఎండ, వాన, చలిని లెక్కచేయకుండా... ఆడ, మగ తేడా లేకుండా రోడ్డుపైనే వంటావార్పు చేస్తూ, చలిలో నిద్రిస్తూ కార్మికులు చేస్తున్న ఈ పోరాటం పక్కనే ఉన్న గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు, స్థానిక గిరిజన ఎమ్మెల్యేలకు కనపడకపోవడం సిగ్గుచేటని ప్రజాసంఘాల నాయకులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. కార్మికుల ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ పాలకులు, 34 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ ను పరిష్కరించాలి నిరవధిక సమ్మె చేస్తుంటే తమ వైపు తొంగి చూడకపోవడంతో ... తమ గోడు వినేవారు లేరని నిరసనకారులు ఇటీవల దున్నపోతుకు వినతి పత్రం ఇచ్చి తమ నిరసనను వినూత్నంగా వ్యక్తం చేశారు. చదువుకోవాల్సిన చిన్నారి చేతులు పొయ్యిల దగ్గర మగ్గిపోతుంటే, పాఠాలు చెప్పాల్సిన పంతులు వంట పాత్రలను శుభ్రం చేస్తుంటే కూడా ప్రభుత్వ పెద్దలు కరుణించ దం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- ప్రభుత్వం దిగి రాకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తాం -- సీఐటీయూ హెచ్చరిక**

వేతనాలు పెంచకపోయినా ఫర్వాలేదు, పాత జీతాలు అయినా కొనసాగించండి మహాప్రభో అంటూ సమ్మె బాట పట్టిన కార్మికులు గోస ప్రభుత్వంకు కనిపించడం లేదా అని కార్మికులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 72 గంటల మహా ధర్నాను విజయవంతం చేశారని తెలిపారు .బుధవారం జరిగిన ధర్నాలో సీఐటీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతూ, సొంత జిల్లాలోనే ఆర్థిక మంత్రి కి ఈ గిరిజన కార్మికుల ఆకలి కేకలు వినిపించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. "తెలంగాణ రాష్ట్రంలో మార్పు తెస్తామని ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, జీతాలు పెంచడం అటుంచితే, పాత జీతాలను తగ్గించడం దుర్మార్గమైన చర్య అని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు.

72 గంటల ధర్నాతోనైనా ప్రభుత్వ మంత్రులు , గిరిజన శాసనసభ్యులు దిగి రాకపోతే, కలిసివచ్చే ప్రజాసంఘాల మద్దతుతో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తాం," అని ఏజే రమేష్ హెచ్చరించారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, విద్యార్థుల తల్లిదండ్రులతో సహా ప్రజాసంఘాల నాయకులు ఆ ప్రజాప్రతినిధులను ఊర్లలో కూడా తిరగనీయకుండా అడ్డుకుంటారని ఆయన స్పష్టం చేశారు

పెరుగుతున్న ప్రజాసంఘాల మద్దతు!గిరిజన కార్మికుల న్యాయమైన పోరాటానికి ప్రజాసంఘాల మద్దతు రోజురోజుకు పెరుగుతోంది. టీవీవీపీ సంఘం భద్రాచలం శాఖ హాస్టల్ వర్కర్ల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. వేతనాలు తగ్గించటం చట్ట వ్యతిరేకమని, దేశ చరిత్రలో ఇటువంటి దుర్మార్గం ఎప్పుడూ జరగలేదని టీవీవీపీ నేతలు పేర్కొన్నారు ఐద్వా (AIDWA): జిల్లా అధ్యక్షురాలు డి. సీతాలక్ష్మి మాట్లాడుతూ, 33 రోజులుగా సమ్మె చేస్తున్నా జిల్లాలోని ముగ్గురు మంత్రులు స్పందించకపోవడం దుర్మార్గమని, కార్మికులకు అండగా ఐద్వా నిలుస్తుందని తెలిపారు.

**- భవన నిర్మాణ కార్మికుల సంఘం:**

డైలీ వెజ్ కార్మికులతో కలిసి భవన నిర్మాణ కార్మికులు కూడా ప్రత్యక్ష ఉద్యమంలోకి వస్తామని హామీ ఇచ్చారు. ఇతర సంఘాలు: ఎల్ఐసి ఏఓఐ, గవర్నమెంట్ హాస్పిటల్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు కూడా సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, కార్మికులకు పాత వేతనాలను కొనసాగించకపోతే, ఇతర సంఘాల మద్దతుతో ప్రజాప్రతినిధుల ఇళ్లను సైతం ముట్టడిస్తామని సీఐటీయూ నాయకులు తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా కార్యదర్శి బ్రహ్మాచారి జేవీసీ నాయకులు సీఐటియు నాయకులు నాగేశ్వరరావు, హీరాలాల్, గిరి ఈశ్వర్ , మంగీలాల్, , జయ కౌసల్య, అనంత రాములు, వెంకటేశ్వర్లు, నరసింహారావు ,మంగమ్మ వందలాదిమంది హాస్టల్ వర్కర్లు పాల్గొన్నారు.





## గీతాంజలి విద్యావేత్తకు అత్యున్నత పురస్కారం!!

- డాక్టర్ కలాం అవార్డు స్వీకరించిన కంది రవీందర్ రెడ్డి
- అందజేసిన తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
- గోదావరిఖని ఎడ్యుకేషన్ డైమండుకు ప్రశంసల జల్లు

**డిడి9వార్త పెద్దపల్లి జిల్లా బ్యూరో అక్టోబర్ 15:**



గీతాంజలి విద్యావేత్తకు అత్యున్నత పురస్కారం లభించినది. బుధవారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ రవీంద్రభారతిలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు స్వీకరించారు అవార్డు గ్రహీత కంది రవీందర్ రెడ్డి. తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతులు మీదుగా అవార్డు స్వీకరించిన కంది రవీందర్ రెడ్డి అనంతరం మాట్లాడారు. అన్ని దానాల్లోకెల్లా విద్యాదానం గొప్పదిగా భావించే తను వేలాది మంది విద్యార్థులను గత 30 సంవత్సరాలుగా ఉన్నతమైన స్థానాలకు తీర్చిదిద్దనని తెలిపారు. తల్లిదండ్రుల కోరిక మేర గీతాంజలి విద్యాసంస్థను స్థాపించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం అహర్నిశలు పాటుపడుతుండడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్టు తెలిపారు. ఆత్మసంతృప్తి కోసం విద్యార్థుల కోసం నూతన బోధన పద్ధతులను అందజేయడానికి అహర్నిశలు పాటుపడతానని తన మనసులోని భావాలను కళ్ళు చెమ్మగిస్తూ తెలిపారు. రాష్ట్రస్థాయి ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు స్వీకరించిన గోదావరిఖని ఎడ్యుకేషనల్ డైమండ్ కంది రవీందర్ రెడ్డికి వివిధ వర్గాల నుంచి ప్రశంసల జల్లు కురవడం కొసమెరుపు.

## సిహెచ్ సి చర్ల లో తొలి సిజేరియన్ ఆపరేషన్





**చర్ల, అక్టోబర్ 15 (డిడి 9 వార్త)**

చర్లమండలకేంద్రంలోని సామాజిక ఆరోగ్యకేంద్రం( సిహెచ్ సి), చర్ల లో ఈరోజు బెస్త కొత్తూరుకు చెందిన తన్నీరు రాజేశ్వరి కి పురిటి నొప్పులు రాగా ఆమెను చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. సుఖ ప్రసవానికి ప్రయత్నం చేయగా అది సాధ్యం కాలేదు. వెంటనే చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవికుమార్ చొరవతో డాక్టర్ శ్రావణి ఆ మహిళకు పెద్దఆపరేషన్(సిజేరియన్)చేసిమగ బిడ్డకు ఊపిరి పోశారు. తల్లి,బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. సామాజిక ఆరోగ్య కేంద్రం, చర్లలో ఇది తొలి సిజేరియన్ ఆపరేషన్ అవ్వడం,అది విజయవంతంగా నిర్వహించడంతో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్ డాక్టర్ రవికుమార్ ను అభినందించారు. కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్ ప్రభుత్వ ఆసుపత్రి చర్ల పై ప్రత్యేకదృష్టిసారించి ఈమారుమూల గ్రామాలకు,ఇక్కడ ప్రజలకు సాంకేతికపరమైన సేవలు అందించడానికి ఎన్నో సదుపాయాలు, సౌకర్యాలు కల్పించినందుకు ఆయనకు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్నడాక్టర్ శ్రావణి,ఇతర ఆసుపత్రి సిబ్బందిని ప్రజలు అభినందించారు.

# సార్..మీ సేవలకు జోహార్

**చర్ల, అక్టోబర్ 15 (డిడి 9 వార్త)**



చర్ల లోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయం లో రైస్ పేట కాలని ప్రాథమిక పాఠశాల ప్రదానోపాద్యాయుడు బత్తుల శ్రీనివాసరావు మాట్లాడుతూ తన కుమారుడు బత్తుల అశోక్ వంశీ, హన్మకొండ లో యూనియన్ బ్యాంక్ మేనేజర్ గా పనిచేస్తున్నాడు. అశోక్ వంశీ జన్మదినం సందర్భంగా చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయంకు 50 కేజీల బియ్యం, విద్యార్థులకు పండ్లు, బిస్కెట్స్, భోజనం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడారు. మారుమూల గ్రామాల విద్యార్థుల ఉన్నతికి చర్లలో వనవాసీ వసతి గృహం నడపడం అబినందనీయమని అన్నారు. విద్యార్థుల పురోభివృద్ధిలో నిలయ కమిటీ సభ్యులు అందచేస్తున్న సేవలు అమోఘమని పేర్కొన్నారు. విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారి అభ్యున్నతిలో బాగస్వాములు కావడం తనకు సంతోషం కలిగిస్తోందని వెల్లడించారు. ఇక్కడి విద్యార్థులలో ఎక్కువ మంది తమ పాఠశాలలో విద్యనభ్యసించడం తనకు గర్వకారణంగా ఉందన్నారు. మారుమూల గ్రామాల నుండి వచ్చి తెలుగు భాష అంతగా తెలియకున్నా వీరిని మట్టిలో మాణిక్యాలుగా తీర్చిదిద్దడం సంతోషకరమని అన్నారు. మౌళిక సదుపాయాలు లేని గ్రామాల నుండి వచ్చి మైదాన ప్రాంత విద్యార్థులకు ధీటుగా విద్యతో పాటు అద్భుతంగా సంస్కృత శ్లోకాలను పఠిస్తుండటం అబినందనీయమని పేర్కొన్నారు. సుదూర, కనీస సౌకర్యాలు లేని గ్రామాల నుండి వచ్చి విద్యనభ్యసిస్తున్నారని, చదువుతో పాటు సంస్కారం, వినయ విదేయత ఉంటే జీవితంలో రాణిస్తారని అన్నారు. కష్టపడి చదివితే జీవితంలో అనుకున్నది సాదిస్తారని, ప్రతి ఒక్కరూ కష్టపడటం అలవర్చుకోవాలని సూచించారు. ప్రతిఒక్కరూ చదువుకోవాలని లేకుంటే దుర్భర జీవితం గడపాల్సి వస్తుందని, ఇటువంటి అవకాశాలకు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. సంస్ద గౌరవ సలహాదారులు, విశ్రాంత ప్రభుత్వ ప్రదానోపాద్యాయులు బివిఎస్ఎల్ నరసింహారావు మాట్లాడుతూ సంస్ద చేస్తున్న సేవలను గుర్తించి విద్యార్థులకు పలు సౌకర్యాలు కల్పిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ పేద విద్యార్థుల చదువులకు సహకరించి వారి ఉన్నతికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనవాసీ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, నిలయ కమిటీ అద్యక్షుడు తాటి పాపారావు, కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాద్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, ప్రభుత్వ ఉపాద్యాయురాలు బేబిరాణి పాల్గొన్నారు.

# ఐటీఐ కాలేజీ ఎదుట ఎస్ఎఫ్ఐ నిరసన

**కాటారం అక్టోబర్ 15 (డి డి 9 వార్త )**

భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రం లో ఉన్న ఐటీఐ కాలేజీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం కాలేజీ ఎదుట ఎస్.ఎఫ్.ఐ నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా జరిగిన ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు స్మరన్, కుమ్మరి రాజు మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో ఏర్పాటు చేసిన ఐటీఐ కాలేజీలో కనీస వసతులు కరువయ్యాయని దుయ్యబట్టారు. సుమారు 80 మంది విద్యార్థులు ఇందులో ఉండగా.. కేవలం 20 మందికి మాత్రమే బెంచీలు ఉండడం శోచనీయమని అన్నారు.




# లెనిన్ కాలనీలో సిపిఆర్ అవగాహన కార్యక్రమం

**చర్ల, లెనిన్ కాలనీ, అక్టోబర్ 15 (డిడి 9 వార్త)**

చర్ల మండల కేంద్రం లెనిన్ కాలనీ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సి )కొయ్యూరు ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో భారత ప్రభుత్వం అక్టోబర్ 13 నుండి అక్టోబర్ 17 వరకు సిపిఆర్ అవగాహన వారంగా ప్రకటించటం జరిగిందని, ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ మెడికల్ ఆఫీసర్ ఈ రోజు లెనిన్ కాలనీ లో ప్రజలకు సిపిఆర్ మీద అవగాహన కల్పించటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సిపిఆర్ అంటే కార్డియోపల్మోనరీ రిససిటేషన్ (Cardiopulmonary Resuscitation). ఇది అత్యవసర పరిస్థితుల్లో గుండె ఆగిపోయినప్పుడు లేదా శ్వాస ఆడనప్పుడు చేసే ప్రాణాలను రక్షించే ఒక ప్రక్రియ. ఈ ప్రక్రియలో ఛాతీపై గట్టిగా నొక్కడం, కృత్రిమ శ్వాస ఇవ్వడం వంటివి ఉంటాయి, ఇది మెదడుకు ఆక్సిజన్‌తో కూడిన రక్తాన్ని తాత్కాలికంగా ప్రసారం చేయడానికి సహాయపడుతుంది అని తెలియజేశారు. గుండెపోటు కేసులు పెరుగుతున్నందున ప్రజలకు సిపిఆర్ శిక్షణ ఇవ్వడం చాలా అవసరమని, సకాలంలో సిపిఆర్ అందించడం వలన ప్రాణాలను కాపాడవచ్చని తెలియజేశారు. సుమారు పది లక్షల మందికి సిపిఆర్ శిక్షణ ఇవ్వడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. దీనికై జాతీయస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అని తెలియజేశారు. అనంతరం ఆరోగ్య శిభిరం నిర్వహించి అరవైమూడు (63) మందికి ఆరోగ్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సచిన్ మొబైల్ డాక్టర్, రామ్ ప్రసాద్ హెల్త్ సూపర్ వైజర్ , దీక్షిత మొబైల్ స్టాఫ్ సిస్టర్, నరసింహ హెల్త్ అసిస్టెంట్ , ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.




# భద్రాచలం ఐటీడీఏ భవనాలకు కొత్త శోభ

- **గిరిజన సంస్కృతి, శిక్షణ కేంద్రాలుగా మార్పు-కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశం**

**భద్రాచలం, అక్టోబర్ 15 (డిడి9 వార్త):**



భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని నిరుపయోగంగా ఉన్న, ప్రస్తుతం వినియోగంలో ఉన్న భవనాలను గిరిజన సంస్కృతిని ప్రతిబింబించేలా, మారుమూల గిరిజన గ్రామాల్లోని ప్రజలు, ముఖ్యంగా మహిళలకు సంక్షేమ పథకాలు, వివిధ రంగాలలో శిక్షణలు అందించే కేంద్రాలుగా మార్చడానికి పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించే ప్రణాళికలు సిద్ధం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత అధికారులను సూచించారు. బుధవారం నాడు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్, సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్టతో కలిసి భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని ఎన్.ఆర్.సి., నాయకపోడు మాస్కుల తయారీ కేంద్రం, పి.ఎం.ఆర్.సి. గదులు, గిరిజన భవనం మరియు పట్టణంలోని గిరి బజారును పరిశీలించారు.

**గిరిజన సంస్కృతికి అద్దం పట్టేలా..**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఐటీడీఏ ప్రాంగణంలో ఖాళీగా ఉన్న భవనాలలో గిరిజనులకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, గిరిజన సంస్కృతికి సంబంధించిన పెయింటింగ్ చిత్రాలు ఏర్పాటు చేయాలని, అలాగే గిరిజన మహిళలకు ఆ పథకాలకు సంబంధించిన శిక్షణలు అందించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.

**శిక్షణలకు వేదికగా భవనాలు**

ఎన్.ఆర్.సి. (NRC) లో: గిరిజన మహిళలకు సిరికల్చర్ యూనిట్‌కు సంబంధించిన యంత్రాలను (మిషనరీ) ఏర్పాటు చేసి శిక్షణలు అందించాలని సూచించారు. పి.ఎం.ఆర్.సి. (PMRC) భవనంలో: ఖాళీ గదులలో పౌల్ట్రీ, వ్యవసాయం, ఇతర పథకాలకు సంబంధించిన పెయింటింగ్ చిత్రాలు, ఫ్లెక్సీల రూపంలో వేయించి, వాటికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని గిరిజనులకు ముఖ్యంగా మహిళలకు అర్థమయ్యే విధంగా తెలియజేస్తూ శిక్షణలు ఇవ్వాలని అన్నారు.

గిరిజన భవనం: సభలు, సమావేశాలు జరుపుకోవడానికి అనువుగా పూర్తిస్థాయిలో సౌకర్యాలు (కూలర్లు, సీలింగ్, సౌండ్ సిస్టం) ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**ఔషధాలు, గిరి బజార్‌లో సౌకర్యాలు:**

మలేరియా కార్యాలయంలో ఖాళీగా ఉన్న భవనంలో 'డ్రగ్ స్టోర్'కు సంబంధించిన అన్ని మందులను భద్రపరచడానికి ర్యాకులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే, జి.సి.సి. (గిరిజన సహకార సంస్థ) ద్వారా నడపబడుతున్న 'గిరి బజార్'లో అమ్మకాలు జరిపే వస్తువులు మార్కెట్ కంటే తక్కువ ధరలకు లభిస్తాయని, మధ్యతరగతి కుటుంబాలు కొనుగోలు చేయడానికి వస్తారని, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. గిరిజనుల నుండి సేకరించే అటవీ ఫలాలు మధ్య దళారుల పాలు కాకుండా, జి.సి.సి. వారే కొనుగోలు చేయాలని అన్నారు.



**గడువు విధించిన కలెక్టర్**

వినియోగంలో ఉన్నవి మరియు ఖాళీగా ఉన్న భవనాలలో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించే ప్రతిపాదనలు ఈ నెల అక్టోబర్ 31వ తేదీ నాటికి అందజేయాలని, నవంబర్, డిసెంబర్ మాసంలో పనులు ప్రారంభించి, ముక్కోటి (ముక్కోటి ఏకాదశి) నాటికి పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చేలా చూడాలని కలెక్టర్ ఐటీడీఏ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్, డి.డి. ట్రైబల్ వెల్ఫేర్ అశోక్, ఈ.ఈ. ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఐ.టి.సి. చీఫ్ మేనేజర్ చెంగల్ రావు, ఎ.సి.ఎం.ఓ. రమేష్, డి.ఎం. జి.సి.సి. సమ్మయ్య, భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, జే.డి.యం. హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# ఇసుక క్వారీల కొరకు గ్రామసభలు...

**అక్టోబర్ 15. డి డి 9 వార్త వెంకటాపురం.( నూగురు)**

వెంకటాపురం మండలంలో గల మొట్లవానిగూడెం, అబ్బాయి గూడెం మరియు ఒంటిచింతగూడెం గ్రామాలకు సంబంధించిన ఇసుక క్వారీ నిర్వహణ సొసైటీల ఎంపిక కొరకు పీసా గ్రామ సభలు నిర్వహించడం జరిగింది.

**ఇట్టి గ్రామసభ లలో**

మొట్లవాణిగూడెం క్వారీ కొరకు కొమరం భీమ్ సొసైటీ, అబ్బాయిగూడెంసొసైటీకొరకుశ్రీలక్ష్మిదేవిసొసైటీమరియు ఏదిర లోని ఒంటిచింత గూడెం క్వారీ కొరకు ముత్యాలమ్మ సొసైటీ లకు గ్రామసభ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించారు.మొట్లవాణిగూడెంక్వారీకొరకులో214మంది గిరిజన ఓటర్లకు గాను 134 మంది, అబ్బాయి గూడెం క్వారీ కొరకు 214 మంది గిరిజన ఓటర్లకు 126 మంది మరియు ఎదిర లోని ఒంటిచింత గూడెం క్వారీ కొరకు 58 మంది ఓటర్లకుగాను 58మందిహాజరైయితమఆమోదమునుతెలియజేసారు. ఈ గ్రామసభలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ పొదిల శ్రీనివాస్, పెస జిల్లా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్ , మండల పంచాయతీ అధికారి ప్రవీణ్ కుమార్ మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.





# 'బంద్ ఫర్ జస్టిస్'కు సీపీఐ సంపూర్ణ మద్దతు

- **42% బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటం ఉధృతం**
- **రాష్ట్ర బంద్‌లో ప్రత్యక్షంగా పాల్గొంటామని సీపీఐ జిల్లా నాయకులు వెంకటేశ్వరరావు వెల్లడి**

**అశ్వాపురం అక్టోబర్ 15 డిడి9 వార్త**

బీసీ రిజర్వేషన్ల సాధన కోసం వివిధ బీసీ సంఘాలతో ఏర్పడిన 'బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ' (బీసీ జేఏసీ) ఈ నెల 18న తలపెట్టిన 'బంద్ ఫర్ జస్టిస్' రాష్ట్ర బంద్‌కు భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ బంద్‌లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యక్షంగా పాల్గొంటామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు తెలిపారు. ఈనపల్లి పవన్ సాయి అధ్యక్షతన అశ్వాపురంలో జరిగిన సీపీఐ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా కమటం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల సాధనకై తెలంగాణ ఉద్యమ తరహాలో ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బీసీ బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు స్టే విధించడాన్ని ఆయన ప్రస్తావించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని గద్దె దింపాలని ఆయన పిలుపునిచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకై పోరాటం ఉధృతం చేయాలని సీపీఐ నిర్ణయించినట్టు తెలిపారు. రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని ఆయన కోరారు.




# భద్రాద్రి యువ క్రికెటర్ రుద్విక్‌కు 'అజీమ్' ప్రోత్సాహం





- **రూ.10 వేల విలువైన క్రికెట్ బ్యాట్ అందజేత**
- **దేశవాళీ క్రికెట్‌లో రాణించాలి: ఎస్కే అజీమ్**

**భద్రాచలం, అక్టోబర్ 15 (డిడి 9 వార్త )**

క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో, క్రికెట్‌లో విశేష ప్రతిభ కనబరుస్తున్న భద్రాచలం యువ క్రీడాకారుడు నక్క రుద్విక్‌కు భద్రాచలం పట్టణ ప్రముఖులు, భద్రాచలం రోటరీక్లబ్‌కమింగ్‌ప్రెసిడెంట్ ఎస్.కె.అజీమ్‌అండగానిలిచారు. రూ.10వేలు విలువ చేసే అంతర్జాతీయ స్థాయి క్రికెట్ బ్యాట్‌ను బుధవారం రుద్విక్‌కు అందజేశారు. భద్రాచలం పట్టణంలోని తేజ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీకి చెందిన రుద్విక్ అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తున్నాడని ఎస్కే అజీమ్ ఈ సందర్భంగా కొనియాడారు. భవిష్యత్తులో రుద్విక్ దేశవాళీ క్రికెట్లో రాణించి, భద్రాచలం కీర్తిని పెంచాలని ఆయన ఆకాంక్షించారు.ప్రతిభావంతులైనయువక్రీడాకారులనుప్రోత్సహించడానికిస్థానికప్రముఖులుముందుకురావాలనిఆయనవిజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ నిర్వాహకులు తేజతో పాటుక్రీడాకారులతల్లిదండ్రులుపాల్గొన్నారు. ఈప్రోత్సాహం రుద్విక్‌తోపాటుఅకాడమీలోనిఇతరక్రీడాకారుల్లోకూడాఉత్సాహాన్నినింపిందనిఅకాడమీనిర్వాహకులుతెలిపారు.

# వాజేడు పీహెచ్సీ ఆధ్వర్యంలో సీపీఆర్ అవగాహన కార్యక్రమం

- **కేజీబీవీ కాలేజ్ & హాస్టల్, వాజేడు (సీపీఆర్ అవగాహన వారోత్సవం సందర్భంగా)**

**వాజేడు అక్టోబర్ 15 (డీడీ9 వార్త):**

వాజేడు మండలంలోని కేజీబీవీ కాలేజ్ అండ్ హాస్టల్ లో సీపీఆర్ (Cardio Pulmonary Resuscitation) ప్రదర్శన మరియు అవగాహన కార్యక్రమంను సీపీఆర్ అవగాహన వారోత్సవం లో భాగంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్, బోధనా సిబ్బంది, పీహెచ్సీ వాజేడు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాద సమయంలో తక్షణ సాయంగా ప్రాణాలను రక్షించేందుకు ఉపయోగపడే సీపీఆర్ విధానం గురించి సిబ్బంది ప్రదర్శించి వివరించారు.

